జగనన్న ఇళ్ల స్థలాల పరిశీలన

వివరాలు తెలుసుకుంటున్న ప్రత్యేకాధికారి రాజు

ప్రజాశక్తి -రామచంద్రపురం

జగన్నాయకులపాలెంలో జగనన్న ఇళ్ల స్థలాలను మండల ప్రత్యేక అధికారి బి. రాజు పరిశీలించారు. ఇళ్ల స్థలాల్లో జరుగుతున్న జియో ట్యాగ్, రోడ్ల నిర్మాణం పరిశీలన చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ తేజేశ్వరరావు, ఎంపిడిఒ కీర్తి స్పందన, హౌసింగ్ ఎఇ గంట రామకష్ణ. పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్ రెడ్డి, విఆర్ఒలు నరేష్, సత్య గౌరీ, సర్పంచ్ అనిశెట్టి రామకృష్ణ వైసిపి కార్యకర్త సాదే రాజేష్ కుమార్, సచివాలయం సిబ్బంది వీఆర్ఏలు పాల్గొన్నారు.

ఆక్రమణలిలా.. ప్రయాణమెలా..?

- ప్రమాదాలకు నిలయంగా ఆక్రమణ కూడళ్లు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

ఆక్రమణలతో ఇరుకుగా మారిన జెడ్.మేడపాడు జంక్షన్, (ఇన్‌సెట్)లో వంతెనకు ఇరువైపులా దుకాణాల ఆక్రమణ

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలు ప్రధాన కూడళ్లు ఆక్రమణలకు గురవుతుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నిత్యం వేలాది వాహనాల రద్దీ కారణంగా కూడళ్లు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి. మండలంలోని జెడ్.మేడపాడు (ద్వారపూడి వంతెన) వారిధి రామచంద్రపురం, మండపేట నియోజకవర్గాల నుంచి ద్వారపూడి మీదుగా హైవేను కలిపే ప్రధాన రహదారి కావడంతో దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. పరిశ్రమలు, రైసుమిల్లులు, ఇటుక బట్టీలు, క్వారీలు, ద్వారపూడి గూడ్స్ వేగన్ షెడ్డులో ఎగుమతులు, దిగుమతుల కారణంగా భారీ వాహనాలు, బస్సులు, ఆటోలు, కార్లు,

జెడ్.మేడపాడు జంక్షన్ సమీపంలో కాలువ గట్టున షెడ్డు నిర్మాణం

ద్విచక్రవాహనాలతో రాజమహేంద్రవరం- కాకినాడ కెనాల్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ వంతెన పక్కన రెండు వైపులా కాలువను చేర్చి పెద్దపెద్ద షెడ్లు వేసి వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. పలుకుబడికలిగిన పలువురు కొందరు వ్యక్తులు ఇరిగేషన్, రోడ్డు భవనాల శాఖ స్థలాలను ఆక్రమించుకుని రేకుల షెడ్లు నిర్మించి వివిధ రకాల వ్యాపారాలకు అద్దెలకు ఇస్తున్నారు. ఈ ఆక్రమణ స్థలాల్లో అద్దె ప్రస్తుతం రూ.4000 నుంచి రూ.6000 వరకు పలుకుతుందంటే పరిస్థితిని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. వంతెనపై ఇటు కాకినాడ వైపు నుంచి వచ్చే వాహనాలు కనపడటంలేదని మండపేట వైపు నుంచి ద్వారపూడి వెళ్లే వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దగ్గరగా వచ్చే వరకు ఎదురుగా ఏవాహనం వస్తోందో తెలియడం లేదని వాపోతున్నారు. వీరికి రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉండటంతో వీటివంక కూడా అధికారులు చూడకపోవడం గమనార్హం. గత ప్రభుత్వ హయంలో మండలంలోని ద్వారపూడి ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆక్రమణలు తొలగించారు. తరువాత అధికారులు పట్టించుకోకపోవడంతో షరామాములుగా మారింది. అయితే ప్రస్తుతం కూడా ఆక్రమణలు కొనసాగుతున్న అధికారులు చర్యలు చేపట్టకపోవడంతో ప్రజలు బాహాటంగా విమర్శిస్తున్నారు. అంతేకాకుండా విద్యుత్ లైన్‌లను ఆనుకుని ఆక్రమణ చేపడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు,స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

కలెక్టర్‌కు నివేదిక అందించాం

ఈ విషయంపై ఇరిగేషన్‌శాఖ బిక్కవోలు సెక్షన్ జెఇ టజినీని వివరణ కోరగా ఆక్రమణలకు సంబంధించి ఇప్పటికే కలెక్టర్‌కు నివేదిక అందించామని ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సిఉందన్నారు.

ఆక్రమణలు తొలగించాలి

ఆక్రమణలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాము. అటు రాజమహేంద్రవరం, ఇటు కాకినాడ వెళ్ళేందుకు బస్సు కోసం ఎదురుచూసేందుకు కూడా స్థలం లేకపోవడంతో అవస్థలు పడుతున్నాము. అధికారులు స్పందించి తక్షణం ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలి.

-ఎం.శ్రీను, వేములపల్లి

వాహనాలు కనిపించడం లేదు

వంతెన పక్కన రెండు వైపులా కాలువకు చేర్చి పెద్దపెద్ద షెడ్లు వేసి వ్యాపారాలు నిర్వహించుకుంటున్నారు. దీంతో ఇటు కాకినాడ, అటు రాజమహేంద్రవరం వైపు నుంచి వచ్చే వాహనాలు కనపడటంలేదు. దీంతో తరచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

-అప్పరబోతు దుర్గాప్రసాద్, మండపేట

నూతనంగా ఎన్నికైన కెవిపిఎస్ జిల్లా కార్యవర్గం

దళితులపై పెరుగుతున్న దాడులు

- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి
- జిల్లా నూతన కమిటీ ఎన్నిక

సమావేశంలో మాట్లాడుతున్న ఆండ్ర మల్యాద్రి

ప్రజాశక్తి -అమలాపురం

కేంద్రం, రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్రమాల్యాద్రి అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ప్రథమ మహాసభలు అమలాపురం స్థానిక యుటిఎఫ్ హోమ్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్యఅతిథిగా ఆండ్రమాల్యాద్రి హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక దళిత సంక్షేమ పథకాలను రద్దుచేశారన్నారు. నవరత్నాల పేరుతో దళితులను మోసగిస్తున్నారనీ రాష్ట్రానికి అన్యాయం చేసిన కేంద్రంతో ఇటు అధికార పార్టీ అటు ప్రతిపక్షాలు ఏకమై నోరు మెదపడం లేదన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారని ఎద్దేవా చేశారు. రాజ్యాంగానికి రక్షణ లేకుండా పోయిందని, ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. నవంబర్ 28, 29 తారీకులలో కర్నూలులో జరుగుతున్న రాష్ట్ర మహాసభలలో వీటన్నిటి పైన చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామన్నారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి క్రాంతి బాబు మాట్లాడుతూ నవరత్నాలలో దళితరత్నం ఎక్కడుందన్నారు. న్యాయవాది పినిపే రాధాకష్ణ మాట్లాడూతూ రాజ్యాంగం అందించిన అనేక ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్న పాలకుల విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ముందుగా మహాసభలు సూచికంగా కెవిపిఎస్ జెండాను రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు క్రాంతి బాబు ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్, జ్యోతిరావు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఇటీవల కాలంలో మరణించిన వారందరికీ మహాసభ సంతాపం తెలియజేశారు. తరువాత కార్యదర్శి కార్యకలాపాల నివేదికను పచ్చిమాల వసంత కుమార్ ప్రవేశపెట్టగా సభ్యులందరూ చర్చించి ఏకగ్రీవంగా నివేదికను ఆమోదించారు. అనంతరం నూతన జిల్లా కమిటీ 19 మందితో ఎంపిక జరిగింది. అనంతరం ఏడుగురు సభ్యులతో ఆఫీస్ బేరర్స్ ను ఎన్నుకున్నారు. నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిమాల వసంత కుమార్, అధ్యక్షునిగా ధోనిపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా శెట్టిబత్తుల తులసీరావు, వాకపల్లి హరీష్ ఈశ్వర్, సహాయ కార్యదర్శులుగా రేవు శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులుగా ధోనిపాటి రాంజీ, యలమంచిలి బాలరాజు, పెయ్యల పరుశురాముడు, గోగి మురళి, మధుబాబు, ఉండ్రాజవరపు ప్రసాద్, నిమ్మకాయల వెంకటేష్, జనిపల్లి సత్యనారాయణ, సురేష్, శ్రీను ,లూటికుర్తి చిన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కారెం వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, బి.బలరాం, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి టి.నాగ వరలక్ష్మి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు భీమాల శ్రీను, కె.సత్తిబాబు, పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

29న జగ్జీవన్‌రామ్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి -అయినవిల్లి

రాజానగరం మండలం లోని కొండ గుంటూరులో మాదిగ పేట నందు ఈ నెల 29న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎంఎస్‌పి మహాజన సోషలిస్ట్ పార్టీ ఇంచార్జ్ ముమ్మిడివరపు చిన్న సుబ్బారావు శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి మందా కృష్ణ మాదిగ విగ్రహ ఆవిష్కరణ చేస్తారన్నారు. కార్యక్రమాన్ని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకులు, పెద్దలు, యువకులు హాజరుకావాలన్నారు. ఈ మేరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎంఎస్‌పి మాహాజన సోషలిస్ట్ పార్టీ ఇంచార్జ్ యార్లగడ్డ సత్తిబాబు ఆధ్వర్యంలో తొత్తరమూడిలో కరపత్రాలు విడుదల చేశారు కార్యక్రమంలో ఎం ఎస్ పి మహాజన సోషలిస్టు పార్టీ పి.గన్నవరం నియోజవర్గం ఎంఆర్‌పిఎస్, ఎంఎస్ పి యువకులు పెద్దలు పాల్గొన్నారు.

మహాసభ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి -అయినవిల్లి

పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘ సభ్యులు

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘాల నాయకు రాలు కె.రాఘవమ్మ పిలుపునిచ్చారు. తొత్తర ముడిలో శనివారం ఆమె ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘాల సభ్యు లతో గ్రామసభ నిర్వహించారు. ఆమె మాట్లా డుతూ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో సభ్యు లతో కలిసి మండల కమిటీలు ఏర్పాటుచేశామన్నారు. ఈ సం దర్భం గా రాష్ట్ర మహాసభ విశిష్టతను వివరించారు. కార్య క్రమంలో కమ్మ సత్తి మంగాదేవిడి, కుడుపూడి సూర్య కుమారి, నేరేడు మిల్లి పార్వతి, దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

26న అంబేద్కరీయుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నవంబర్ 26న అమలాపురం ఎర్ర వంతెన సమీపంలో ఏర్పాటు చేసిన అంబేద్కరీయుల ఆత్మీయ కలయికను జయప్రదం చేయాలని జిల్లా సాధన సమితి నాయకులు పిలుపునిచ్చారు. ఉప్పలగుప్తంలో శనివారం జిల్లా సాధన సమితి మండల కన్వీనర్ కుంచే బాబులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవం రోజున అంబేద్కర్ వాదులంతా ఏర్పాటు చేసుకున్న ఈ ఆత్మీయ కలయికకు ప్రతి గ్రామం నుంచి అంబేద్కరీయులంతా అధిక తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు ఇసుకపట్ల రఘుబాబు,గెడ్డం సురేష్ బాబు ,కడిమి చిన్నవరాజు,రేవు తిరుపతిరావు, పినిపే జయరాజు, దోనిపాటి బాలమ్మ, ఉండ్రు బాబ్జి, అయితాబత్తుల వెంకట కష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గౌరవ ప్రదమైన జీవనం కొనసాగించాలి

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- ఆపరేషన్ పరివర్తన 2.0లో లబ్ధిదారులకు చెక్కుల అందజేత

చెక్కు అందజేస్తున్న కలెక్టర్, ఎస్‌పి, ఇతర ఉన్నతాధికారులు

ప్రజాశక్తి -అమలాపురం

సారా వత్తిని సాగించేవారు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించి ప్రత్యామ్నాయ వత్తుల్లో గౌరవ ప్రదమైన జీవనం కొనసాగి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సూచించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పరివర్తన 2.0 లో భాగంగా ఎస్ఇబి, జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ భతి కల్పించడంలో భాగంగా సారా వత్తిని మానివేసి సన్మార్గంలో అడుగుపెడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 65 గ్రామాలను నాటు సారా రహిత గ్రామాలుగా ఎస్ఇబి పోలీస్ విభాగాల సమన్వయంతో తీర్చిదిద్దామన్నారు. జిల్లాలో మొదటి విడతగా 64 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా అందులో 29 మంది అర్హులకు తక్షణ సహాయం పొందుటకు శ్రీనిధి, ఉన్నతి పథకాల కింద సుమారు రూ.21 లక్షల ఆర్థిక సహాయం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మిగిలిన 35 మందికి అర్హతను అనుసరించి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తారు. డిఆర్‌డిఎ పీడీ వి.శంకర ప్రసాద్, జిల్లా అడిషనల్ ఎస్‌పి కె.లతా మాధురి, తదిరులు పాల్గొన్నారు.

అఖిల భారత సహకార వారోత్సవాలు

అల్లవరం మండలం దేవగుప్తం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్) ఆధ్వర్యంలో శనివారం అఖిల భారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఎంపీ చింతా అనురాధ, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎంపీ ప్రసంగించారు. అనంతరం స్థానిక పిఎసిఎస్ లో రుణాలు పొంది మరణించిన పదిమంది రైతులకు సహకార భారతి పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున చెక్కులను పరిహారంగా పంపిణీ చేశారు. పశుసంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన పశు ఆరోగ్య శిబిరాన్ని వారు తిలకించారు. కార్యక్రమంలో డిసిసి బి చైర్మన్ ఆకుల వీర్రాజు, పిఎసిఎస్ చైర్మన్ జిన్నూరు రామారావు, డిసిసిబి సిఇఒ ఆర్‌వి.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ముగ్గులను పరిశీలిస్తున్న టీచర్లు

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

జాతీయ గ్రంథాలయ వారో త్సవా ల్లో భాగంగా కపిలేశ్వ రపురం శాఖా గ్రంధాల యంలో శనివారం గ్రంథా లయ అధికారిని డి.శివ కుమారి ఆధ్వర్యంలో జెడ్‌పి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహి ంచారు. తొలిత అంతర్జాతీయ మహిళా దినోత్సవంసందర్భంగా మాజీప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ రంగవల్లులు పోటీలను గ్రామ సర్పంచ్ సాకా శ్రీనివాస్, పాఠశాల హెచ్‌ఎం వెంకట్రాజు, మహిళా ఉపాధ్యాయురాలు ప్రారంభించారు. జూనియర్స్ సీనియర్స్ విభాగాల్లో 36 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. కార్య క్రమంలో గ్రంథాలయ పాలకరాలు డి. శివ కుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - ఆలమూరు

జొన్నాడలో మూలాటిరేవు బిసి కమ్యూనిటీ హాల్ వద్ద శనివారం పంచాయతీ కార్యదర్శి చిక్కాల వీరమాత, ఉప సర్పంచ్ నాంద్ర నాగమోహన్ రెడ్డి సమక్షంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెదపళ్ళ పీహెచ్సీ పరిధిలోని డాక్టర్ పి.భవాని శంకర్,104 డాక్టర్ వై.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైసిపి నేత కట్టా ప్రసాదు, వైద్య సిబ్బంది,రోగులు పాల్గొన్నారు.

సూర్యనారాయణకు శుభాకాంక్షలు తెలుపుతున్న బుల్లియ్య, నాయకులు

ఘనంగా సూర్యనారాయణ పుట్టిన రోజు

ప్రజాశక్తి - అంబాజీపేట

కోనసీమ జిల్లా టిడిపి కార్యదర్శి గంగ సూర్య నారాయణ పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య, చిన్నం విజయారావులు సూర్యనారాయణ కు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. గుమ్మడి వెంకటేశ్వరరావు, గల్లా అశోక్, అయ్యగారి సూరిబాబు, మూలపాలెం సర్పంచ్ బొబ్బ ప్రశాంత్, కె.వెంకటేశ్వరరావు తదితరులు సూర్యనారాయణకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి అవగాహన

ప్రజాశక్తి -అమలాపురం రూరల్

పాల్గొన్న సర్పంచ్ సునీత, ఎంపిడిఒ, సిబ్బంది

బండారులంక గ్రామపంచాయతీలో సర్పంచ్ పెనుమాల సునీత అధ్యక్షతన సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు పలు విషయాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. అమలాపురం రూరల్ ఎంపిడిఒ కె.విజయ్ ప్రసాద్ పాల్గొని సిబ్బందిని ఉద్దేశించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆవాస్ ప్లస్ గ్రామీణ హౌసింగ్ స్కీమ్ లో భాగంగా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలు అందించారు. అదేవిధంగా జల్ జీవన్ మిషన్ ప్రాముఖ్యతను నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.రమేష్ ఈ కార్యక్రమం గురించి వివరించారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆర్‌ఎస్‌ఎస్.సూరపరాజు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో జెవివి నాయకులు, రోటరీ క్లబ్ సభ్యులు, హెచ్‌ఎం తదితరులు

జెవివి ఆధ్వర్యంలో 'చెకుముకి' పరీక్ష

ప్రజాశక్తి-రాజోలు

మలికిపురంలో చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా గత నెలలో నిర్వహించిన పాఠశాల స్థాయి విజేతలకు శనివారం స్థానిక ఎఫ్‌డిటి హైస్కూల్ నందు మండల స్థాయి పరీక్ష ఘనంగా నిర్వహించారు. జెవివి నాయకులు సిహెచ్.తులసిరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయాలంటే చెకుముకి ప్రతిభా పరీక్షలు దోహదపడతాయన్నారు. టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్న విద్యార్థులకు, విజేతలకు అందజేసిన మెమెంటోలను మలికిపురం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గెడ్డం ఫిలిప్ రాజు సమ కూర్చారు. సెక్రటరీ మురళి కృష్ణ, రొటేరియన్ గెడ్డం తులసి భాస్కర రావు, నల్లి శివ కుమార్, జన విజ్ఞాన వేదిక కార్యనిర్వాహకులు చిట్టి బాబు, శివ కుమార్, బేతినీడి శ్రీనివాస్, హెచ్‌ఎం పెచెట్టి శ్రీని వాసరావు, వివేకానంద ప్రసాద్ విజేతలకు బహుమతులు అందజేశారు.


చెముడుకలంలో పూర్ణకుంభంతో ఎంఎల్‌ఎ చిర్ల

ఘనంగా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - ఆలమూరు

చెముడులంక పరిధి తూర్పు డెల్టా ప్రధాన కాలువ తీరంలో మండల వైసిపి కన్వీనర్ తమ్మన శ్రీనివాసు ఆధ్వర్యంలో ధనలక్ష్మి అమ్మవారి ఆలయంపై నిర్మించిన అమ్మవారి ముఖ ప్రతిమతో పాటు అష్టలక్ష్మి అమ్మవార్ల విగ్రహాల ప్రతిష్ట శనివారం జరిగింది. ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారి ముఖ ప్రతిమను ప్రారంభించారు. ముందుగా ఎంఎల్‌ఎ చిర్లకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సుమారు రూ.6 లక్షలతో నిర్మితమైన అమ్మవారి ముఖ ప్రతిమకు ఎంఎల్‌ఎ చిర్ల రూ.1లక్షా యాభై వేలు విరాళం ఇచ్చారు. కార్యక్రమంలో దొండపాటి చంటి, బి.వీర వెంకట్రావు, అడబాల వీర్రాజు, దొండపాటి శ్రీను, రాయుడు వెంకటేష్, మోటూరి సురేష్, తమ్మన హరి, దొండపాటి వెంకటేశ్వరరావు (బుల్లిరెడ్డి), దొండపాటి వెంకటరామయ్య, తుమ్మా శ్రీనివాసు, కంభంపాటి సత్తిబాబు, ఎరుబండి శ్రీరామచంద్రమూర్తి, బొర్రా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాల్లో పలుచోట్ల మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు.

రాజోలు మాజీ ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కడలిలో ఆమె విగ్రహానికి సర్పంచ్ చొప్పల గుణ నాథ్ తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు. **మండపేట** స్థానిక సంగమేశ్వర కాలనీలో ఎంపిపి పాఠశాల్లో స్వాతంత్ర్య సమరయోధులు ఝాన్సీ లక్ష్మీబాయి, మాజీ ప్రధాని ఇందిరా గాంధీల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పాఠశాల హెచ్‌ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు **మండపేట** స్తానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ చిత్ర పటానికి, రాజరత్న సెంటర్, పోలీస్ స్టేషన్ వద్ద గల ఇందిరమ్మ విగ్రహాలకు ఎఐసిసి సభ్యులు, మండపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ కామన ప్రభాకరరావు తదితరలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు **అమలాపురం రూరల్** గరీబ్ హఠావో నినాదంతో పేదరిక నిర్మూలన కోసం కృషి చేసిన వ్యక్తి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ అని కాంగ్రెస్ కమిటీ ఎస్‌సి డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దేవరపల్లి రాజేంద్రబాబు అన్నారు. అల్లవరం మండలం మామిడి తోటలో గ్రామస్తులు నిర్వహించిన ఇందిరాగాంధి 105 వ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

సమస్యలు తెలుకుంటున్న మంత్రి

ప్రజాసమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మంత్రి వేణు అన్నారు. ద్రాక్షారామలో గడప గడపకూ.. కార్యక్రమంలో ఆయన పాల్గొని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి అంబటి భవాని, వైసిపి నాయకులు పెట్టా శ్రీనివాస్, టి.సత్యనారాయణ, వాసంశెట్టి శ్యామ్, గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, వెంకటాయపాలెం సర్పంచ్ యల్లమిల్లి సతీష్ కుమారి, మేడిశెట్టి శేషారావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రూ. 40,130 విలువైన సరుకు జప్తు

-జాయింట్ కలెక్టర్ కోర్టు ఉత్తర్వులు జారీ

ప్రజాశక్తి - కాకినాడ

పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణా, రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు తదితరాలు నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి శనివారం నిత్యావసరాల చట్టం-1955, సెక్షన్ 6ఎ కింద ఆరుగురుపై నమోదైన ఆరు కేసులను విచారించి, సీజ్ చేసిన సుమారు రూ.40,130 విలువైన సరుకును ప్రభుత్వ నిధి జప్తు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్టు కాకినాడ జెసి ఎస్.ఇలక్కియ ఒక ప్రకటనలో తెలిపారు.

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

చిన్న బ్రహ్మదేవంలో అతిసార నేపథ్యంలో గ్రామంలో పతి వీధిలో చేపట్టిన పరిశుభ్రత, పారిశుధ్య పనులు, ట్యాంకర్‌లతో మంచినీటి సరఫరా, ప్రతి ఇంటికి ముందస్తుగా అందజేస్తున్న మెడికల్ కిట్లు పంపిణీ పనులను పరిశీలించారు. శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ దగుబాటి దొరబాబు ఆధ్వర్యంలో అధికారులు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ జె సీతారామారావు, డాక్టర్ సిహెచ్ ధనలక్ష్మి ఎంపీడీఒ కరక హిమ మహేశ్వరి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

రక్తదాన శిబిరంలో పాల్గొన్న డాక్టర్ చంద్రశేఖర్

శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ఫౌండర్స్ డే సందర్భంగా స్థానిక పెనుమర్తి ఆసుపత్రిలో శనివారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరానికి ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ, తిమ్మాపురం సబ్-ఇన్స్పెక్టర్ నాగార్జున రాజు ప్రారంభించారు. శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ చంద్రశేఖర్ సంకురాత్రి మాట్లాడుతూ శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి ఫౌండర్స్ డే సందర్భంగా నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లందరికి కతజ్ఞతలు తెలిపారు. తిమ్మాపురం గ్రామం సర్పంచ్ బెజవాడ సత్యనారాయణ మాట్లాడుతూ 34వ సారి తాను రక్తదానం చేశానన్నారు. శిబిరంలో సంకురాత్రి ఫౌండేషన్ సి.ఈ.ఓ. రాజేష్ కామిరెడ్డి, రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ వై.డి. రామరాజు, రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ పరాసర, రోటరీ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ కామరాజు, అరవింద్ కామిరెడ్డి, డాక్టర్ అవినాష్ మహేంద్రకర్, డాక్టర్ శివరామకృష్ణ, కత్తిపూడి శ్రీను, ఆదిత్య, జెఎన్టియుకె విద్యార్థులు, శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి సిబ్బంది, శారదా విద్యాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

కరప ఎస్ఐగా రామకృష్ణ

ప్రజాశక్తి- కరప

కాకినాడ త్రీ టౌన్ ఎస్ఐగా పనిచేస్తున్న రామకష్ణను కరప ఎస్‌గా నియమించడంతో శనివారం ఆయన కరప స్టేషన్ కార్యాలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామకష్ణ మాట్లాడుతూ కరప మండలంలో సారా తయారీ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఊబకాయంతో రోగాలు

ప్రజాశక్తి - కాకినాడ

డాక్టర్ రామ్మోహన్ రావు

ప్రపంచ స్థూల కాయం నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక నాగమల్లి సెంటర్ వద్ద వున్న ఇనోదయ హాస్పిటల్ ఆవరణలో శనివారం ఇనొదయ ఎండీ డాక్టర్ గోడవర్తి రామ్మోహన్ రావు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆధునిక యాంత్రిక జీవనంలో ఆహారంపై అశ్రద్ధ, సరైన శారీరక శ్రమ లేని కారణంగా శరీరంలో బరువు అతిగా పెరిగి స్థూలకాయం సంభవిస్తుందని తెలిపారు. దీని నివారణకు వైద్యరంగ ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. కేవలం ఒక్క వైదుడు సేవలు మాత్రమే కాదని, స్థూలకాయం నివారణలో అన్ని విభాగాల వైద్యనిపుణుల బందం సేవలు దీనిలో కీలకం అన్నారు. ఆహార నియమాలు, శారీరక వ్యాయామం, క్రమం తప్పకుండా పాటిస్తే కొంతమేర బైట పడడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. అనంతరం చికిత్సలో భాగంగా పలు రకాల శస్త్ర చికిత్సలపై పవర్ ప్రెజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. ఆసుపత్రి డైటీషియన్ డాక్టర్ హిమాని, వీరభద్ర రావు పాల్గొన్నారు.

తిరుపతిలో మహా అన్నదానం

ప్రజాశక్తి- పెద్దాపురం

పెద్దాపురం మండలం తిరుపతిలోని శంగార వల్లభ స్వామి ఆలయంలో శనివారం మహా అన్నదానం నిర్వహించారు. శనివారం ఒకరోజు వివిధ టిక్కెట్లు ద్వారా రూ. 2,45,160, అన్నదానం విరాళాల ద్వారా రూ.98,037 ఆదాయం సమకూరిందనిఇఒ పులి నారాయణమూర్తి తెలిపారు.

ఆవేదన.... ఆందోళన...

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రహసనంలా మారడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా రోడ్ల ప్రమాదంలో ఐదుగురు, పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృతి చెందిన ఘటనలు అధికారుల పర్యవేక్షణ వైఫల్యాలను దర్పణం పడుతోంది. తాడేపల్లి గూడెం కడియద్ద వద్ద గవర్నర్ బాణాసంచా కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో పలువురు మృత్యువాత పడిన విషయం విదితమే. ఈ ఘటన మరువక ముందే దేవరపల్లి మండలం, గౌరిపల్లంలోని విజన్ డ్రగ్స్‌లో జరిగిన ప్రమాదంలో రత్తయ్యలు, మునుయ్య, వి.వి.సత్యనారాయణ అనే ముగ్గురు మృతి చెందారు. ఈ ఘటనలో కంపెనీ యాజమాన్యం మృతుల కుటుంబ సభ్యులకు కనీస సమాచారం తెలియజేయక పోవటంపై కార్మికుల కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయి. మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు మద్దతుగా సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో ప్రభుత్వ యంత్రాగం కదిలొచ్చింది. హోం మంత్రి తానేటి వనతితతో పాటు, జిల్లా కలెక్టరు ఇతర అధికారులు స్పందించి, ప్రభుత్వం దిగొచ్చి మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. ఇప్పటికైనా పరి శ్రమల శాఖ అధికారులు స్పందించి నిబంధనలను అమలు చేయని పరిశ్రమలపై కొరడా ఝుళిపించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నారు. అదే విధంగా రక్షణ చర్యలపై దృష్టి సారించాల్సి ఉంది.

ప్రహసనంలా ధాన్యం కొనుగోళ్లు

ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రహసనంలా మారింది. దళారీ వ్యవస్థను అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం నూతన సాంకేతిక విధానాన్ని అమల్లోకి తెచ్చిన విషయం విదితమే. ఈ క్రాప్‌లో నమోదైన పంటల వివరాలు ఆధారంగా రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం తకొనుగోలు జరుగుతోంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ కొనుగోలు పూర్తి స్థాయిలో అమలుకు నోచుకోలేదు. తాజాగా అనపర్తిలో రైతులు ఉన్నతాధికారులను నిలదీసిన ఘటన చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోళ్లలో నూతన విధానాలను తొలి రోజుల్లో వ్యతిరేకించిన రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ ఇచ్చి ముందుకు రావటంతో సానుకూల వాతావరణం నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ధాన్యం సాగు విస్తీర్ణంలో అత్యధికంగా కౌలు రైతులే సాగు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో కౌలు రైతుల గుర్తింపు కార్డులు సుమారు 1.50 లక్షలకు మించలేదు. క్షేత్రస్థాయిలో ఈ సంఖ్యకు రెట్టింపు సంఖ్యలో కౌలు రైతులు ఉన్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ప్పటికీ ధాన్యం నగదు భూ యజమానుల ఖాతాలో జమవుతుంది. దీంతో కౌలు, బకాయిలు మినహాయించుకుని ఇస్తామని యజమానులు చెప్తుంటంతో రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అదేవిధంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా 21 రోజుల్లో నగదు జమ చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. గత ఖరీఫ్‌లో ఆలస్యం కారణంగా జరిగిన నష్టాన్ని గుర్తు చేసుకుంటున్నారు.

పౌల్ట్రీ రంగం కుదేలు

ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు మందగించడం, కార్తీకమాసం వంటి కారణాలతో కోడి మాంసం ధరలు నేలను తాకాయి. రిటైల్ మార్కెట్లో లైవ్ కేజీ ధర రూ.120కి పడిపోయింది. రైతులకు కేజీకి రూ.80 నుంచి రూ.90మి మధ్యలోనే చెల్లింపులు జరుగుతున్నాయి. కనీసం రూ.150 చెల్లిస్తేనే గిట్టుబాటు అవుతుందని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వం కేటగిరీ వారీగా యూనిట్లు ధర 4.85 మరో కేటగిరీకి రూ.3.85చొప్పున పవర్ చేస్తోంది. విద్యుత్ ధరలను తగ్గించాలని గత కొన్నేళ్లుగా పౌల్ట్రీ రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. కోళ్ల పరిశ్రమ పెద్ద తరహా పరిశ్రమ కిందకు రాదని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించి సబ్సిడీ కల్పించాలని కోరుతున్నారు. అదే విధంగా పౌల్ట్రీ రైతుకోళ్ల పెంపకానికి అవసరమై న దాణా మొక్కజొన్న, జొన్నలు, చీర్, సోయా దాణాపై సబ్సిడీ ఇవ్వాలని కోరుతు న్నారు. పౌల్ట్రీ పరిశ్రమతో పాటు అనుబంధ రంగమైన లారీ పరిశ్రమ ఇతర విభాగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా 40 వేల మందికి ఉపాధి లభిస్తోంది. ధరలు లేకపోవటంతో ప్రస్తుతం ఆయా రంగాల మనుగడకూడా కష్టతరంగా మారుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఆదుకోకుంటే ఈ రంగం పూర్తిగా మూతపడుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది.

అర్థాకలితో పాఠాలు... ఆచరణ శూన్యం

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో తీసుకొచ్చిన విధానాల ఫలితంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం విదితమే. అయితే ఇంటర్మీడియెట్ విద్యలో ప్రారంభించిన పథకాలు కొనసాగిస్తోంది. కాలేజీలను ప్రారంభించిన నాలుగు నెలలు గడిచినా ఇప్పటికీ పాఠ్యపుస్తకాలను అందజేయలేదు. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా ఈ విద్యా సంవత్సరం నుంచి మండలానికి ఒక మహిళా కాలేజీ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ఆర్భాటంగా ప్రచారం చేసిన విషయం విదితమే. ఈ మేరకు జిల్లాలో 44 హైస్కూల్‌లను కాలేజీలుగా ప్రమోట్ చేసింది. అయితే ఆ కాలేజీలో విద్యార్థులకు కావల్సిన మౌలిక సౌకర్యాలు, పాఠ్యాంశాలు బోధించేందుకు లెక్చరర్లను కేటాయించలేదు. దీంతో కాలేజీలలో బోధన ప్రారంభం కాలేదు. అక్కడ అడ్మిషన్లు తీసుకున్న విద్యార్థులను సమీపంలోని కాలేజీలకు పంపించినట్లు అధికారుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. పాఠ్యపుస్తకాలు లేకపోవటంతో లెక్చరర్లు చొరవ తీసుకుని సీనియర్ల నుంచి సేకరిం చిన పాఠ్యపుస్తకాలను జూనియర్లకు అందజేసినట్లు విద్యార్థులు చెబుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో వ్యవహ రించి ఇంటర్మీడియెట్ విద్యకు ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతున్నారు.

అభివృద్ధికి పన్నుల ఆదాయమే ఆధారం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

పన్నుల ద్వారా వచ్చే ఆదాయమే అభివృద్ధికి ఆధారమని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు అన్నారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాల యంలో ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలాల పన్నుల వసూళ్లపై ఆయన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులతో సమీక్షించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.48 కోట్లు ఆస్తి పన్ను వసూళ్లకు ఇప్పటి వరకు రూ.28 కోట్లు వసూలయ్యాయన్నారు. మార్చి చివరి నాటికి రూ.20కోట్లు వసూలు చేసి నూరుశాతం లక్ష్యాన్ని సాధించా లన్నారు. ఇప్పటి వరకు 67శాతం మాత్రమే లక్ష్యాన్ని సాధించారని, డిసెంబర్ చివరి నాటికి మరింత వేగవంతం పెంచాలని ఆయన ఆదేశించారు. అలాగే రూ.11 కోట్లు కుళాయి పన్ను బకాయి ఉండగా ఇప్పటి వరకు రూ.3.7 కోట్లు మాత్రమే వసూలయిందని చెప్పారు. ఆస్తి పన్నుతో పాటు కుళాయి పన్నులు కూడా వసూలయ్యేలా చూడాలన్నారు. మెరుగైన పారిశుధ్య నిర్వహణ కోసం వసూలు చేస్తున్న యూజర్ చార్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతీ ఇంటికి మూడు డస్ట్‌బిన్ లతో పాటు ఇంటింటికి చెత్త సేకరణ కోసం ప్రత్యేక సిబ్బందిని, హూపర్ టిప్పర్ వాహనాలను కూడా సమకూర్చామన్నారు. వీటి నిర్వహణకు ప్రతీ నెల 56 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. సాధారణ ప్రాంతాల్లో రూ.90 చొప్పున, మురికివాడల్లో రూ.30 చొప్పున వసూలు చేయాలన్నారు. బుధవారం యూజర్ చార్జీలపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో ఒక్క రోజులోనే రూ.7.47లక్షలు వసూల యిందన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, ఆరోగ్యాధికారి డాక్టర్ పృధ్వీచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త రోడ్లుపై వేసినవారికి నోటీసులు : కాకినాడ నగరంలోని 12వ సర్కిల్‌లోని 38వ డివిజన్ మల్లయ్య అగ్రహారంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. ఆ ప్రాంతంలోని ఓ హాస్టల్ వద్ద చెత్తను నిర్లక్ష్యంగా పడవేయడంపై హాస్టల్ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకోవాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. తనిఖీల్లో భాగంగా దోమల నియంత్రణ కోసం చేసే ఫ్యాగింగ్ సక్రమంగా అవ్వడంలేదని పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై పారిశుధ్య సేవలపై విధిగా ఇంటి యజనమానులు సంతకాలు చేసి నిర్ధారించాలని, సక్రమంగా సేవలు అందకపోతే సంతకాలు చేయవద్దని సూచించారు.

కలుషిత జలలాతో మత్స్య సంపదకు ముప్ప

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కలుషిత నీటిని పైప్ లైన్ ద్వారా సముద్ర జలాల్లోకి విడుదల చేయడంతో మత్స్య సంపద అంతరించిపోయి ముప్పు వాటిల్లుతుందని టిడిపి అధికార ప్రతినిధి, పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎంవిఎస్ఎన్ వర్మ సూచించారు. శనివారం అమీనాబాద్, ఉప్పాడ, మూలపేట మత్స్యకార నాయకులతో మాజీ ఎమ్మెల్యే వర్మ నిర్వహించిన సమావేశంలో మత్స్యకార నాయకులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వర్మ మాట్లాడుతూ అరబిందో కంపెనీ తీర ప్రాంతంలో కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణం చేపడుతోందని, పైప్‌లైన్ ద్వారా సముద్రంలో విడుదల చేయడంతో మత్స్య సంపద దెబ్బతిని మత్స్యకారుల జీవనోపాధి మీద పడుతుందన్నారు. ఈ విషయాన్ని ఇదివరకే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలే దన్నారు. కలుషిత జలాలను విడుదల చేస్తున్న పైపులైను తక్షణమే తొలగించకుంటే ఉద్యమిస్తామన్నారు. దీనిపై ప్రభుత్వం బహిరంగ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కెమికల్ ఫ్యాక్టరీలకు మద్దతు ఇవ్వకుండా కాలుష్య రహిత ఫ్యాక్టరీలు నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద రెడ్డి. కోతిని రమణ, శ్రీనివాస్, సూరాడ శ్రీను, శీలం రాజామణి, మారయ్య, పల్లేటి శ్రీను, ఏనుగు శివాజీ, మెరుగు తాతారావు, ఇతర మత్స్యకారులు పాల్గొన్నారు.

వన సమారాధనలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

సరదాగా కార్తీక సమారాధన

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్ళరేవు మండల పరిషత్ పాలకమండలి ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు, అధికారుల కార్తీక వన సమారాధన జి. వేమవరం గ్రీన్ వ్యాలీలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉసిరి చెట్టుకు పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం అందరూ ఆటపాటలతో సరదా సరదాగా సందడి చేశారు. ప్రతి ఏడాది కార్తీకమాసంలో అంతా కలిసి వన సమారాధన చేసుకోవాలని ఎంపీపీ రాయుడు సునీత ఆకాంక్షించారు. అనంతరం పురుషులకు వాలీబాల్, మహిళలకు టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్స్, అత్యాక్షరి, బాల్ ఇన్ ద బకెట్ పోటీలు ఫిజికల్ డైరెక్టర్ గుత్తుల మల్లేశ్వరరావు నిర్వహించారు. గెలుపొందిన వారికి ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ దున్న జనార్దన్ రావు , జడ్పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, రాయుడు గంగాధర్, వైస్ ఎంపీపీలు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, కొపనాతి లలిత, నాగరాజు, సర్పంచుల సమైక్య మండల అధ్యక్షులు టిళ్లపూడి నాగేశ్వరరావు, ఎంపీడీవో అనుపమ, కోరంగి ఎస్సై శ్రీనివాస్ కుమార్, ఏ. ఎస్. ఐ. సత్యనారాయణ, మండల ఏ.వో. మోహన్ కష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం అంతా కొనుగోలు కేంద్రం ద్వారా సేకరించేలా రైతుల్లో చైతన్యం కల్పించాలన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు నూనె రామారావు చౌదరి,ఎస్ సురేష్,ఎం ప్రసన్న,కే శ్రీనివాస్, రైతు భరోసా కేంద్రం సిబ్బంది,పిఏసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆపదమిత్ర శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాకినాడ జిల్లాలకు చెందిన 100 మంది ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ విద్యార్థులకు ఆపదమిత్రల శిక్షణ కార్యక్రమాన్ని సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రంలో శనివారం ప్రారంభించారు. 12 రోజులపాటు జరిగే ఈ శిక్షణను శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ జె.వేణుగోపాల్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. శిక్షణ కేంద్ర ఫ్యాకల్టీలు పి శ్రీనివాసు, ప్రసాద్, బి ఆంజనేయులు, నిహారికలు పలు అంశాలపై వివరరించారు. కార్యక్రమంలో ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ 3వ అదనపు జిల్లా కోర్టు : కాకినాడ

I.A. No. 146/2022
A.S.S.R. No. 1689/2020

Between:

శ్రీమతి కొప్పాడ ఆదిలక్ష్మి ...పిటీషనర్ / అప్పిలెంట్

మరియు

పూసర్ల నాగేశ్వరరావు వగైరా ...రెస్పాండెంట్లు

R9 : మల్లిడి శైలజారెడ్డి, D/o. అమ్మిరెడ్డి డో.నెం. 4-9-10, కొవ్వూరు రోడ్డు, జగన్నాధపురం, కాకినాడ.

పై నెంబరు I.A. No. 146/2022 మరియు A.S.S.R. No. 1689/2020లలో 9వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు పిటీషన్ **ది. 09-12-2022 నకు** వాయిదా అయివున్నది. కావున 9వ రెస్పాండెంట్ అయిన మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో **ఉదయం గం. 10-30 ని॥లకు** హాజరు అయి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై నెంబరు పిటీషన్ తమ పరోక్షమున తీర్మానం చేయబడును అని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, ప॥గో॥జిల్లా

M.V.O.P.No. 21/2020

బిట్వీన్:

Md.హసిన బేగమ్ & Others ...పిటీషనరు

&

కర్రి శివ శంకర్ & Others ...రెస్పాండెంట్లు

టు: ఆర్-2: సత్యనారాయణ రెడ్డి, తండ్రి: చిన్న వెంకట రెడ్డి, R/o. 9-178, చాకిరేవు మెరక, కాజులూరు గ్రామం మరియు మండలం, తూర్పు గోదావరి జిల్లా. ఓనర్ ఆఫ్ టాటా ఏస్ నెం. AP 05 TA 5016.

మీరు పై తెలిపిన M.V.O.P.No. 21/2020 లో పై తెలిపిన 2వ ప్రతివాది అయివున్నారు. మీకు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. పై తెలిపిన 3వ భీమవరం అదనపు జిల్లా వారి కోర్టు వారి యొక్క ఉత్తరువు ప్రకారం మీరు **డిసెంబరు నెల 2వ తేదీ 2022వ సం॥రం ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరు కావలెను.** లేని ఎడల సదరు విషయమై మీకు పరోక్షముగా విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేదీ: 02-12-2022

నిమ్మల వీరవెంకట సత్యనారాయణ సెల్: 98482 13165
నిమ్మల నవీన్, సెల్: 89781 22722
అడ్వకేట్, భీమవరం.

కోడూరుపాడులోని జగనన్న కాలనీని సందర్శించిన కలెక్టర్

జగనన్న లే అవుట్లలో పూర్తిస్థాయి వసతులు

ప్రజాశక్తి -అమలాపురం

ప్రతి శనివారం నవరత్నాలు పేదలందరికీ ఇల్లు నిర్మాణ కార్యక్రమం, హౌసింగ్ డే నిర్వహణలో భాగంగా అల్లవరం మండల పరిధిలోని కోడూరుపాడు గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న కాలనీని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఆర్‌డిఒ వసంతరాయుడులు మండల బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అన్ని చర్యలు వేగవంతం చేయాలని క్షేత్రస్థాయి అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ నందు గృహ నిర్మా ణాలు చేపట్టిన లబ్ధిదారులతో గహ నిర్మాణాల తీరు గురించి ఆరా తీసి వారికున్న సమస్యలను తెలుసుకొని క్షేత్ర స్థాయి అధికారులతో చర్చించి ఆయా సమస్యలు పరిష్కారానికి చర్యలు తక్షణమే చర్యలు తీసుకో వాలని ఆదేశించారు.

22న సైన్స్ కాంగ్రెస్ సంబరాలు

ప్రజాశక్తి -రామచంద్రపురం

జిల్లా విద్యాశాఖ, ఎపి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సంయుక్తంగా జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ సంబరాలు స్థానిక విఎస్ ఎం కళాశాల్లో జరుగుతాయని డిఇఒ రవి సాగర్ తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముందుగా రిజిస్టర్ చేసుకున్న పాఠశాల నుంచి ఒక గైడ్ టీచర్, ఒక విద్యార్థి ప్రాజెక్ట్ తీసుకుని ఉదయం 9 గంటలకు విఎస్ఎం కళాశాలకు చేరుకోవాలన్నారు. వీటికి సంబంధించిన పోస్టర్‌ను కళాశాల బృందం శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జివిఎస్.సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయిని రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆటల పోటీలకు 15 మంది ఎంపిక

ప్రజాశక్తి -ఆత్రేయపురం

వాడపల్లి హై స్కూల్ కు చెందిన15 విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం నాదెళ్ల వెంకట్రావు తెలిపారు. పాఠశాల జరిగిన కార్యక్రమంలో పోటీలకు ఎంపికైన విద్యార్థులను శనివారం సత్కరించారు. హెచ్ఎం మాట్లాడుతూ సీనియర్ విభాగంలో 10 మంది లాంగ్ జంప్, జావ్లిన్, రన్నింగ్, త్రో బాల్, కబడ్డీ, ఖో ఖోలోను, జూనియర్ విభాగంలో ఐదుగురు షాట్ పుట్, ఖో ఖో, త్రో బాల్ లో మండల, నియోజక వర్గ స్థాయిలో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి కి ఎంపికయ్యారన్నారు.

మల్లిబాబు కుటుంబానికి ఎంఎల్ఎ పరామర్శ

ప్రజాశక్తి- ఐ.పోలవరం

మురమళ్లకు చెందిన వై సి పి వాణిజ్య విభాగము సభ్యులు గోకవరపు మల్లిబాబు తండ్రి గోకవరపు పుల్లేశ్వరావు ఇటీవల మరణించారు. మృతుని కుటుంబ సభ్యులను శనివారం ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకటసతీష్ కుమార్ పరామర్శించారు. ఆయన వెంట జెడ్పిటిసి సభ్యులు ముదునూరి సతీష్ రాజు, నేల కిషోర్, మండల పార్టీ అధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతిరాజు, సర్పంచ్ కాలేరాజబాబు, వాసురాజు తదితరులు ఉన్నారు.

ఉపకరణాలు పంపిణీ చేసిన 'పారా' సిబ్బంది తదితరులు

వికలాంగులకు ఉపకరణాల అందజేత

ప్రజాశక్తి-రావులపాలెం

పారా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చాయ్‌విగార్డ్ వారి ఆర్థిక సాయంతో 8 మంది వికలాంగులకు శనివారం రూ.37,296లు విలువచేసే కాలిపర్స్ (బూట్లు) అందజేశారు. పారా అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సెబాస్టియన్ మాట్లాడుతూ పిల్లలను ఈ బూట్లతో నడిపించినట్లు అయితే దీని ద్వారా పిల్లలు నడవడం నేర్చుకుంటారన్నారు. అదేవిధంగా వారి పనులు వారు చేసుకోగలుగుతారని చెప్పారు. ప్రతిభవంతుల కోఆర్డినేటర్ సుబ్బాయమ్మ, బి.మహిమారావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఆస్ట్రియా నుంచి వచ్చిన స్పెషల్ టీచర్స్, పారా సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు

ప్రజాశక్తి-రావులపాలెం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే టిడిపి అధినేత చంద్రబాబు విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. శనివారం రావులపాలెం వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్ఎ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం తప్పు లేదన్నారు. అయితే మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో 96 శాతం అమలు చేసిన విధానం, ప్రజల నుంచి వస్తున్న మన్ననలు చూసి చంద్రబాబు ఓర్వలేక ఇష్టానుసారం మాట్లాడుతున్నారన్నారు. చంద్రబాబు తన తీరు మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెబుతావన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ఆలమూరు

బడుగువానిలంకకు చెందిన బడుగు యేసు ఇటీవల గోదావరి సంభవించిన వరదల కారణంగా మరణించాడు. బాధిత కుటుంబానిక తక్షణమే ప్రభుత్వ నుంచి రూ.4 లక్షల అప్పట్లోనే అందింది. మరలా ఇప్పుడు సిఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6 లక్షల చెక్కును ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి మృతుని కుటుంబ సభ్యులకు శనివారం గోపాలపురంలోని తన నివాసంలో పార్టీ శ్రేణుల సమక్షంలో అందచేశారు. ఎంఎల్ఎ చిర్ల మాట్లాడుతూ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి దీంతో రూ. 10 లక్షలు సాయం అందజేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త దూలం సత్తిబాబు, ఉప సర్పంచ్ భర్త పినమాల తాతాజీ, సొసైటీ చైర్మన్ వీరా గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

పలువురికి దంత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

అమలాపురం కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో శనివారం చల్లపల్లి పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరంలో పలువురికి వైద్యపరీక్షలు చేశారు. శిబిరాన్ని సర్పంచ్ ఇసుకపట్ల జయమణి ప్రారంభించారు. వైద్యులు లిఖిత, సత్యనవీన్, రత్నాకమలలు రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. అలాగే గొల్లవిల్లిలో అమలాపురం సాయి సంజీవని, రాజమహేంద్రవరం శ్రీరామ ఐ కేర్ రెటీనా ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత దంత, కంటి వైద్య శిబిరాన్ని సర్పంచ్ జొన్నాడ శ్రీ దుర్గ ప్రారంభించారు. **మండపేట** అర్తమూరులో ఎస్‌బిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 153వ ఉచిత హోమియో వైద్య శిబిరం ఏర్పాటుచేశారు. రాజమహేంద్రవరం డాక్టర్ అల్లు రామలింగయ్య హాస్పిటల్ వైద్యులు 250 మందిని రోగులను పరీక్షించి ఉచితంగా ట్రస్ట్ ద్వారా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి -ఉప్పలగుప్తం

చల్లపల్లికి చెందిన కొల్లు భీమారావుకు మాతా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం శనివారం రూ.5 వేలు సాయం చేశారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు పుణ్యమంతుల రజని మాట్లాడుతూ భీమారావు తన రెండు కిడ్నీ లు పాడై డయాలసిస్ కొరకు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో ఆయన కుటుంభ పోషణ కష్టతరం గా మారడంతో సంఘ సభ్యులంతా ఆయనను పరామర్శించి వారు సమకూర్చిన ఆ మొత్తాన్ని ఆయనకు అందజేశామన్నార. కార్యక్రమంలో అనాతవరం, చల్లపల్లి, చినగాడవిల్లి, అయినవిల్లి తదితర శాఖల సభ్యులు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌గా జగన్నాథం

ప్రజాశక్తి-రాజోలు

కడలిలో కపోతేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా అరవ జగన్నాథం శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు మాట్లాడుతూ రాబోయే షష్టి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు.

విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి-మండపేట

మెడికల్ సీట్ సాధించిన మండపేట విద్యార్థి టేకి రవి కిషోర్ ను తాపేశ్వరం సురుచి ఫుడ్స్ అధినేత పోలీసుల మల్లిబాబు శనివారం అభినందించారు. తాపేశ్వరంలో పొలిశెట్టి సత్తిరాజు, భూషణం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో చదివిన విద్యార్థి రవి ఇంటర్ బైపిసి మోపిదేవిలోని ఎపిఆర్‌జెసి ప్రభుత్వ రెసిడెన్షియల్ కాలేజ్‌లో చదివాడు. విద్యార్థి ఏలూరు ఆశ్రమ్ మెడికల్ కాలేజీలో సీటు సాధించాడు. తండ్రి శ్రీనివాస్ తో కలిసి మల్లిబాబును కలిశారు.

ప్రకటన

నా క్లయింట్ **పాలిక సింహాచలం** అనే **సోడదాసు శారద, D/o.**(లేటు) పాలిక వీరన్న, రాయుడు పాలెం నివాసి ఇచ్చిన వివరణ ప్రకారం నా క్లయింటు యొక్క తల్లి గారైన పాలిక పెద్ద సత్తియ్యమ్మ గారి ద్వారా తన వాటాకు సంక్రమించి, సర్పవరం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యలయంలో 1వ పుస్తకంలో డాక్యుమెంటు నెం.13874/2021గా రిజిస్ట్రీ కాబడిన స్థిరాస్థి కాకినాడ రూరల్ మండలం, రాయుడుపాలెంలో గల ఇ.నెం.1-493/3, ఆర్.సి.సి.రూఫ్ డాబా ఇల్లు నాటి నుండి నేటి వరకు సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించుచున్న ఇంటిని తన అవసరాల నిమిత్తం అమ్మదలచినారు. దీనిపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలోగా తెలియజేయవలెను. తదుపరి ఏ విధమైన అభ్యంతరములు నా క్లయింటును నిర్బంధించజాలవు అని తెలియజేయడమైనది.

P.V. సుబ్రహ్మణ్యం
అడ్వకేట్,
న్యూగెగోలుపాడు, కాకినాడ.
సెల్: 9493077440

కాకినాడ
తేది:19-11-2022

మహారాజశ్రీ కాకినాడ 4వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.No. 78/2019

Between:

పెమ్మనబోయిడి కృష్ణమూర్తి & అనదర్ ...అప్పిలెంట్లు

AND

పెమ్మనబోయిడి రామచంద్రరావు & 3 అదర్స్ ...రెస్పాండెంట్లు

TO: 4th Respondent:

సిరిగినీడి గంగాభవాని Alias బుజ్జి, భర్త: వెంకటేశ్వరరావు, వయస్సు 43 సం॥లు, గృహిణి, డో.నెం. 5-2, సాయిబాబా గుడి వద్ద, తూరంగి, కాకినాడ రూరల్ మండలం, KJCJ

పై నెంబరు అప్పీలులో 4వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. సదరు రెస్పాండెంటు **ది.13-12-2022 సం॥రం తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేనిచో పరోక్షమున తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

B.G.K.LAW CHAMBERS
Advocates, D.No.20-1-20,
Kakinada, Main Road, Kakinada.
19-11-22. Cell: 70136 94211

మహారాజశ్రీ రాజమహేంద్రవరం గౌరవనీయులైన 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.యస్.నెం.285 / 2020

పార్టీలు:

వైట్ల శేషగిరి ...వాది

మరియు

పోలిన వెంకటేశ్వరరావు మరియు వగైరా ...ప్రతివాదులు

టు:

2) మలిరెడ్డి శ్రీలక్ష్మి, (భర్త) రామకృష్ణ, హిందువు, వయస్సు 40 సం॥లు, డోరు నెం. 4-21/ఎ, పి.నాయకంపల్లి, గండేపల్లి మండలం, కాకినాడ జిల్లా.

పై వాది ప్రతివాదులపై తనఖా బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసిన పై దావా మీ హాజరు నిమిత్తము పై కోర్టులో ది. 24-11-2022వ సం॥రం తేదీకు వాయిదా అయి వున్నది. కావున మీరు పై కోర్టు ఎదుట **ది.24-11-2022వ సం॥రం తేదీ ఉదయం గం॥10:30 ని॥లకు స్వయముగా గాని, ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హాజరై మీ అభ్యంతరములు తెలియ పర్చుకోగలరు.** లేని యెడల పై దావా మీ పరోక్షమున నిర్ధారింపబడును.

యమ్.ఆర్.సత్యసాయి (రాంబాబు)
పిటిషనర్ తరపున అడ్వకేట్,
డోరు నెం. 86-11-11/1, వాడ్రేవునగర్,
తిలక్ రోడ్డు, రాజమహేంద్రవరం.

ప్రకటన

మహారాజశ్రీ అమలాపురం రెండవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

A.S.No. 23/2021

బిట్వీన్:

కొమ్మిరెడ్డి గంగాధరరావు ...అప్పీలెంట్

Vs

బత్తుల వెంకటరమణ & 2 వగైరాలు ...రెస్పాండెంటు

TO:

R-1: బత్తుల వెంకటరమణ, తండ్రి: లక్ష్మణరావు (లేటు), హిందూ, వ॥ 48 సం॥లు, డో.నెం. 5-3-22/7, దొమ్మేటి వారి వీధి, అమలాపురం, అమలాపురం (మం), తూ॥గో॥జిల్లా.

R-2: బత్తుల క్రిష్ణ బాబు, తండ్రి: లక్ష్మణరావు (లేటు), హిందూ, వ॥ 43 సం॥లు, -do-

R-3: బత్తుల చిట్టిబాబు, తండ్రి: లక్ష్మణరావు (లేటు), హిందూ, వ॥ 38 సం॥లు, -do-

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా పై పేర్కొన్న అప్పీలు నందు రెస్పాండెంట్లకు ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనుట లేనందున శ్రీ కోర్టు వారు ఈ ప్రకటన ద్వారా ఆర్డరు వేసియున్నారు. కావున మీరు **ది.08-12-2022 సం॥రం తేదీ లగాయితు ఉదయం గం॥ 10:30 ని॥ల లగాయితు మీరు వ్యక్తిగతంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయకోరుచున్నాము.**

(శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం)

అమలాపురం, 18-11-22.

శ్రీకాశి శేషారావు,
అడ్వకేట్, అమలాపురం.

ప్రకటన

మహారాజశ్రీ తణుకు రెండవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 282/2022

బిట్వీన్:

వాది: సన్నిది సత్యనారాయణ మూర్తి అనే సత్యనారాయణ

AND

ప్రతివాది: గాదె నాగేశ్వరరావు, తండ్రి: వెంకట రత్నం, 46 సం॥లు, హిందూ, పురుషుడు, వ్యాపారం, నివాసము కానూరు గ్రామము, పెరవలి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నెంబరు దావా నందు మీరు వాదికి ఇవ్వవలసిన ది.17-11-2021 సం॥రం తేదీ మూడు ప్రాంశరీ నోట్లు బాకీ రికవరీ నిమిత్తం దాఖలు చేసిన పై నెంబరు దావా నందు మరియూ సదరు దావా బాకీనకు హామీగా మీ తాలూకు ఆస్థిని తోడజప్తు చేయించవలసినదిగా దాఖలు చేసిన ఐ.ఎ.నెం.102/2022 పిటీషను నందు కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఎన్నిసార్లు సమన్లు, నోటీసులు పంపించిననూ అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అమలు జరుగు నిమిత్తం ది. 24-11-2022 సం॥రం తేదీనకు వాయిదా వేసి యున్నారు. కావున **ది.24-11-2022 సం॥రం తేదీ ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను.** లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//BY ORDER//

రాయసం రామబద్రుడు
వాది/పిటీషనరు తరుపు న్యాయవాది,
తణుకు. సెల్: 97050 01656